సమావేశంలో మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

■ నీటి ఎద్దడి నివారణకు కృషిచేయాలి ■ ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

వెంకటాపురం (నూగూరు), మార్చి 20 : తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు సమగ్ర ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాయలంలో అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సరఫరాలో సమయపాలన పాటించాలన్నారు. తాగునీటి వృథాను అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, దీని ద్వారా ఇంటింటికీ సమృద్ధిగా నీరందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు అధికారులకు కాల్ చేస్తే తక్షణం స్పందించాలని ఆమె సూచించారు. తాగునీటి వినియోగం, సంరక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధిక నీటి వినియోగం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాలో లైన్ అపరేటర్లు అలసత్వం వహిస్తే సహించేది లేదని, మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డ బ్ల్యూఎస్ సీఈ శ్రీనివాసరావు, ఎస్ఈ మాణిక్యారావు, ఎన్పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్ రావు, మండల ప్రత్యేకాధికారి రాంపతి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ వీర భద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న లక్ష్మీనర్సింహారావు, ఎంపీపీ దంపతులు

క్రీడాకారులకు అండగా ఉంటా

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

ములుగు రూరల్, మార్చి 20 : క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రికెట్ కిట్ల పంపిణీకి ఆయన హాజరై మాట్లాడుతూ ఆటలు ఆహ్లాదాన్నిస్తాయని, ఆరోగ్యానికి చాలా మంచివన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, తమ వంతు ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ప్రదీప్‌రావు, పాలెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

ములుగు మండలంలోని కాసిందేవిపేటలో నిర్మిస్తున్న రామాలయానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు బుధవారం రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీ నర్సింహారావుతో పాటు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌ను శాలువాలతో సన్మానించారు. అనంతరం దుగ్యాల సలేందర్‌రావు, సంపత్‌రావు, దేవేందర్‌రావు, శ్రీనివాస్‌రావుల తల్లి మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్‌లు అహ్మద్‌పాషా, పాలెపు శ్రీనివాస్, నాయకులు గండ్రకోట సుధీర్‌యాదవ్, భూక్యా మురళి, గ్రామస్తులున్నారు.

సోమసూత్ర పునరుద్ధరణ పనులు ప్రారంభం

పనులు చేస్తున్న సిబ్బంది

వెంకటాపూర్, మార్చి 20 : రామప్ప దేవాలయంలో సోమసూత్ర పునరుద్ధరణ పనులను బుధవారం పురావస్తు శాఖ అధికారులు ప్రారంభించారు. గర్భాలయంలో అభిషేకం చేసిన నీళ్లు బయటికి వెళ్లకుండా ఆలయం కుంగడంతో పా టు సోమసూత్ర దారి సైతం కొంతమేరకు మూ సుకుపోయింది. దీంతో అభిషేకం చేసిన నీరు బయటికి పోయేందుకు ఆలయం బయటి వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేస్తున్నారు.

వర్షాకాలం నాటికి సాగునీరివ్వాలి

■ రెండు నెలల్లో చిన్న కాళేశ్వరం పూర్తి చేయాలి
■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కాటారం/ మహదేవపూర్, మార్చి 20 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు స్టేజ్-2 పంప్‌హౌస్ మరమ్మతు పనులు రెండు నెలల్లో పూర్తి చేసి వర్షాకాలం పంటలకు సాగునీరు ఇవ్వాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. కాటారం మండలం గారెపల్లి వద్ద రెండో దశ పంప్‌హౌస్, బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మందిరం, ఎర్ర చెరువులకు సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై బుధవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకుముందు ఆయన మహదేవపూర్ మండలంలోని ఎర్ర చెరువు, మందిరం చెరువుకు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. రానున్న రెండు నెలల్లో గోదావరి నుంచి పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్, పంప్‌హౌస్ మోటర్లు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. మందిరం, ఎర్ర చెరువు నీటి సామర్థ్యం పెంపునకు ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెండో పంప్‌హౌస్ వద్ద నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. గోదావరి తీర ప్రాంత రైతులకు సాగునీరందించేందుకు చేపట్టిన ఈ పనుల వల్ల 45 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ప్రాజెక్టు ద్వారా 13 చెరువులకు నీటి సరఫరా జరుగుతుందని, తద్వారా పంటలకు ఇబ్బందులుండవన్నారు. అప్రోచ్ కెనాల్ పంప్‌హౌస్ మరమ్మతు పనులు పూర్తిచేసి ఎర్ర, మందిరం, కొత్త, గారెపల్లి చెరువులను గోదావరి నీటితో నింపాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు కాల్వల నిర్మాణానికి కావాల్సిన భూ సేకరణకు, అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలివ్వాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల, కొత్త, మందిరం, ఎర్ర చెరువులను, మహదేవపూర్ వద్ద ఆగిపోయిన పైపులైన్ పనులను పరిశీలించారు. భూగర్భం నుంచి పైపులైన్లు వేస్తున్నందున రక్షణగా హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డీఈలు ఉపేందర్, సూర్య, పరశురాం, ఏఈలు విజయ్‌కుమార్, వెంకన్న, తిరుపతి, ఎంఈఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ పాషా ఉన్నారు.



కాటారం : ఎర్ర చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

వైభవంగా నారసింహుడి కల్యాణం

■ కనుల పండువగా ఎదుర్కోలు
■ కొనసాగుతున్న కోటంచ బ్రహ్మోత్సవాలు

రేగొండ, మార్చి 20 : కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నరసింహస్వామి, లక్ష్మీదేవి కల్యాణ తంతు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈవో బిళ్ల శ్రీనివాస్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణానికి ముందు స్వామివారిని అశ్వవాహనంపై, లక్ష్మీ దేవిని పల్లకీపై తీసుకొచ్చి ఆలయ ఆవరణలో ప్రధాన అర్చకుడు తూపురాని బుచ్చమాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు ఎదుర్కోలు తంతు, అనంతరం కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్లను తీసుకెళ్లి కల్యాణం జరిపించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ ఎర్రబెల్లి రవీందర్‌రావు, ధర్మకర్తలు, ఎన్ఎస్ఆర్ సంస్థల సీఎండీ నాయినేని సంపత్‌రావు, ఆలయ మాజీ చైర్మన్ కొల్లూరి రాజేశ్వర్‌రావు, కుందూరు రవీందర్‌రెడ్డి, ఇంగె మహేందర్, ఎంపీపీ పున్నం లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న అర్చకులు

భూపాలపల్లి అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి

కృష్ణకాలనీ, మార్చి 20 : పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్దు కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పది రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో వందశాతం ఆస్తి పన్ను వసూలుకు ప్రజలు, వ్యాపారస్తులు, కార్మికులు సహకరించాలని కోరారు. బకాయిలు రూ. 6.20 కోట్లు ఉండగా, ఇప్పటి వరకు రూ.3.60 కోట్లకు పైగా మాత్రమే వసూలయ్యాయన్నారు. ఇంకా రూ.2కోట్లకు పైగా వసూలు కావాలన్నారు. పన్నుల వసూలుతోనే మున్సిపాలిటీ అభివృద్ధి అవుతుందన్నారు. గడువులోగా బకాయిలు చెల్లించాలని చైర్‌పర్సన్ కోరారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న శ్రీనివాస్‌కుమార్

ములుగురూరల్, మార్చి 20 : ఎయిడ్స్ వ్యాధిపై యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 15-29 ఏళ్ల మధ్య వయస్సు వారు ఎయిడ్స్ బారిన పడుతున్నారని, దీని నిర్మూలనకు యువత భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ముగ్గురు విజేతలకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ, నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ అన్వేష్, రిసోర్స్ పర్సన్స్, కస్టర్ ప్రాజెక్టు మేనేజర్ జ్యోతి, కౌన్సెలర్ రవీందర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆకులపల్లి మధు, డీసీపీవో ఓంకార్, హరికృష్ణ, కృష్ణవేణి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే మహిళలకు ఆరోగ్యం

■ భూపాలపల్లి డీడబ్ల్యూవో నాగేశ్వర్‌రావు

రేగొండ : పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

భూపాలపల్లి రూరల్, మార్చి 20: అంగన్‌వాడీ కేంద్రంలో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. భూపాలపల్లి మండలంలోని గుడాడ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడాలో భాగంగా సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు ప్రతి రోజూ పండ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ తిరుపతి, అంగన్‌వాడీ టీచర్స్ శారద, రజిత, జ్యోతిలక్ష్మి, ఆశా వర్కర్స్ కవిత, ప్రవంతి, సుమలత పాల్గొన్నారు.

కొత్తపల్లిలో..

రేగొండ (గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి

■ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మార్చి 20: ఎన్నికల వేళ సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాళేశ్వరంలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుతో పాటు నాలుగు అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. రాత్రి సమయంలో సిబ్బంది కనిపించేలా లైటింగ్, రోడ్డుపై వచ్చే వాహనదారులకు కనిపించేలా రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించాలని ఆదేశించారు. చెక్ పోస్టుల పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సంఘ విద్రోహ వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల నియమావళిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎటువంటి ఉల్లంఘనలు జరిగినా సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూపాలపల్లి అదనపు ఎస్పీ (ఆపరేషన్) భుజంగరావు, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, వర్టికల్ డీఎస్పీ నారాయణనాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

బస్ డిపో ఏర్పాటు చేయకుంటే మంత్రి ఇంటి వద్ద నిరాహార దీక్ష

ఏటూరునాగారం, మార్చి 20 : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏటూరునాగారంలో బస్‌డిపో ఏర్పాటు చేయకుంటే మంత్రి సీతక్క ఇంటి ముందు నిరాహార దీక్ష చేస్తామని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 ఏండ్లుగా నేతలు హామీలకే పరిమితమవుతున్నారని, ఇచ్చిన మాట ప్రకారం మంత్రి వెంటనే బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పార్లమెంటు ఎన్నికల తర్వాత మంత్రి ఇంటి ముందు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గండపెల్లి సత్యం, రావుల జనార్దన్, కర్నె సంపత్, ఎలకపర్తి శ్రీనివాస్, చక్రవర్తి, కుమ్మరి సత్యం, పడిదల శ్రీను, ఎలేందర్ రెడ్డి పాల్గొన్నారు.

లక్నవరంను సందర్శించిన టైనీ బీట్ ఆఫీసర్లు

గోవిందరావుపేట, మార్చి 20 : లక్నవరం సరస్సును బుధవారం టైనీ బీట్ ఆఫీసర్ల బృందం సందర్శించింది. టీఎస్ఎఫ్ఏ కోర్సు డైరెక్టర్ సీహెచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్ల 44వ బృందం లక్నవరంతో పాటు ఎకో పార్క్‌ను సందర్శించారు. లక్నవరం సమీపం నుంచి ఏకో పార్క్ వరకు సుమారు 8 కిలో మీటర్ల మేర ట్రెక్కింగ్ నిర్వహించారు. బృందానికి గంగారెడ్డి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీవో జోగేందర్, పస్రా రేంజ్ అధికారి మాధవీ నీతల్, ఎఫ్ఎస్‌వో వేణుగోపాల్, బీట్ ఆఫీసర్లు దీప్‌లాల్, చైతన్య, అబ్జల్ ఉన్నారు.

ములుగులో దొంగల హల్‌చల్

ములుగు రూరల్, మార్చి 20 : ములుగులో దొంగలు హల్‌చల్ చేశారు. మంగళవారం రాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లారు. బాధితుడు కొమ్ముల సంజీవ్ కథనం ప్రకారం.. రాత్రి తన ఇంటి ముందు బైక్‌ను పార్క్ చేశానని, ఉదయం కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఇంటి పక్కనే ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో ముఖానికి గుడ్డ కట్టుకున్న గుర్తు తెలియని వ్యక్తి బైక్ తీసుకెళ్తున్నట్లు రికార్డు అయిందన్నారు. కొంత కాలంగా ములుగులోని ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్నాయని, దీనిని తోడు ద్విచక్ర వాహనం చోరీతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

ఆక్రమణకు గురైన స్థలాన్ని జీపీకి అప్పగించాలి

ములుగు రూరల్, మార్చి 20 : ఆక్రమణకు గురైన స్థలాన్ని అధికారులు గ్రామ పంచాయతీకి అప్పగించాలని మండలంలోని జీవంతరావుపల్లి గ్రామ పెద్దలు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ బొల్లకుంట సమీపంలో ఉన్న భూమిలో హనుమాన్ ఆలయం నిర్మించినట్లు చెప్పారు. దాని పక్కన ఉన్న ఖాళీ స్థలంలో జీపీ తీర్మానం ప్రకారం భూమిని చదువు చేసి బతుకమ్మ ఆట స్థలంగా ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. కాగా, గ్రామానికి చెందిన ఓ కుటుంబం కొన్ని రోజుల క్రితం స్థలాన్ని ఆక్రమించుకొని ప్రహరీ నిర్మించిందన్నారు. విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలుపగా వారు సర్వే చేసి తిరిగి జీపీకి అప్పగించారన్నారు. కాగా, సదరు కుటుంబం తిరిగి భూమిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిందని, వారం రోజుల క్రితం ఎంపీవో రహీమ్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి బతుకమ్మ ఆట స్థలాన్ని జీపీకి కేటాయించాలని కోరారు. సమావేశంలో గ్రామ పెద్దలు మేరె సది, కొండబోయిన శంకర్, ఆలోతు దేవ్‌సింగ్, ఆంగోతు వంశీ, జంపు, శ్రీధర్ పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికే విష ప్రచారం

చిట్యాల, మార్చ్ 20 : కొంతమంది కాంగ్రెస్ నాయకులు తనపై అవాస్తవాలు చెప్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల్లో రూ.లక్ష చొప్పున వసూలు చేశాననే ఆరోపణలపై ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి 20 ఇండ్లు మంజూరుకాగా, అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో పనులు చేపట్టామరు. మెటీరియల్ రేట్లలో వ్యత్యాసం రావడంతో కాంట్రాక్టర్‌కు రూ.లక్ష అదనంగా ఇచ్చేందుకు గ్రామస్తులు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. వారి నుంచి తాను డబ్బులు తీసుకుంటే స్లాబ్ లెవల్ పనులెలా జరిగాయని ప్రశ్నించారు. ఆరోపణల్లో వాస్తవంలేదన్నారు. తనపై, బీఆర్ఎస్‌పై బురదజల్లే రాజకీయాలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు సుజాతా రాజునాయక్, జంబుల తిరుపతి, నాయకులు మైపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకన్న, సురేశ్, మోహన్, శశిధర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

దారిలో తీసిన కందకాలను చూపుతున్న రైతులు

కందకాలు పూడ్చివేయాలి

మంగపేట, మార్చి 20 : మండలంలోని కమలాపురం శివారు రేగులగూడెం గ్రామానికి వెళ్లే దారిలో అటవీ అధికారులు తీసిన కందకాలు పూడ్చివేయాలని స్థానిక రైతులు కోరారు. బుధవారం సాయంత్రం మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు దారిలో ఇష్టారాజ్యంగా కందకాలు తీయడం వల్ల కమలాపురం నుంచి పంట పొలాలకు వెళ్లే రైతులతో పాటు, రేగులగూడెం నుంచి కమలాపురం వైపు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. తమ పరిస్థితిని అధికారులు అర్థం చేసుకొని దారిలో కందకాలను వెంటనే పూడ్చివేయాలని కోరారు.

రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ

గోవిందరావుపేట/వెంకటాపూర్, మార్చి 20 : ప్రజలు తమ సమస్యల పరిష్కా రం కోసం తహసీల్దార్ కార్యాలయంలో చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. గోవిందరావుపేట, వెంకటాపూర్ తహసీల్దార్ కార్యాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించడంతో పాటు ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్లు సృజన్‌కుమార్, సదానందం, డిప్యూటీ తహసీల్దార్లు మమత, కిశోర్, ఆర్ఐలు రాజేందర్, సుధాకర్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గోవిందరావుపేట, చల్వాయి, పస్రా, వెంకటాపూర్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ పరిశీలించారు. టాయిలెట్లు, విద్యుత్‌తో పాటు అన్ని సౌకర్యాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

వెంకటాపురం (నూగూరు), మార్చి 20 : ఏజెన్సీలోని వైద్య సిబ్బంది, అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ములుగు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వైద్యశాలలోని రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులు, పరిసరాలను పరిశీలించడంతో పాటు ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

ఓటు హక్కుపై అవగాహన అవసరం

చిట్యాల, మార్చి 20 : ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సీ విజిల్ యాప్, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ ఓటు విలువను తెలుసుకోవాలని సూచించారు. తమ తల్లిదండ్రులు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంపీడీవో రామయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

రేగొండ, మార్చి 20 : పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి బీ శ్రీదేవి అన్నారు. ఏప్రిల్ 14 వరకు శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మండల పశువైద్యాధికారి మైథిలి ఆధ్వర్యంలో రేగొండలో శిబిరాన్ని ప్రారంభించి 100 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదవాలి

మంగపేట, మార్చి 20 : విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జీపీడీవో రమాదేవి అన్నారు. మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాల 9, 10వ తరగతుల విద్యార్థులకు హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్, వృత్తి విద్యా కోర్సుల ద్వారా లభించే ఉద్యోగావకాశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

పలిమెల, మార్చి20 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మధర్ థెరిస్సా బ్యాంకు చైర్మన్ సుగుణ, మహిళా సంఘాల అధ్యక్షురాలు మల్లిక అన్నారు. బుధవారం మండలకేంద్రంలో లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో మధర్ థెరిస్సా బ్యాంకు మేనేజర్ మేకల మల్లేశం, మహిళలు మల్లిక, సుగుణ, వేల్పుల సరోజన, వెంకటస్వామి, స్వరూప, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

మంగపేట, మార్చి 20 : మండలంలోని జ బ్బోనిగూడెం శివారులో బుధవారం ట్రాక్టర్ బోల్తా పడటంతో పా దుమూరుకు చెందిన డ్రైవర్ ఎండీ యాకూబ్ పాషా (40) మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. జబ్బోనిగూడెం సమీపంలో జ